PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 218 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 05 ఆగస్టు 2025

## ప్రజావాణి కార్యక్రమానికి 181 అర్జీలు




## కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం









## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా

# హైదరాబాద్

- హైదరాబాద్ నుంచే ం
- 40 శాతం ఫార్మా ఉత్పత్తులు
- 047 నాటికి 3 ట్రిలియన్ల
- ఎకానమీగా తెలంగాణ
- లిల్లీ ఫార్మా కంపెనీ
- ప్రారంభోత్సవంలో
- సిఎం రేవంత్

**హైదరాబాద్,ఆగస్టు 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిను మిగతా2లో...



## ఉత్కంఠ భరిత పోరులో

# భారత్ విజయం

## - సిరాజ్ ఆఖరి వేళ మెరుపులు


**చెన్నై,ఆగస్టు 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంగ్లాండ్ పర్యటనను టీమిండియా అద్భుతంగా ముగించింది. ఊహించని ట్విస్ట్‌లతో నిండి, చివరి శ్వాస వరకు ఉత్కంఠగా సాగిన ఐదో టెస్టులో భారత్ 6 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఓవర్‌నైట్ స్కోర్ 339/6తో ఐదో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. టీమిండియా బౌలర్ల ధాటికి చివరికి 367 పరుగులకే ఆలౌట్ అయింది. ప్రధానంగా మహ్మద్ సిరాజ్ (5 వికెట్లు - 104 పరుగులు) విజృంభణతో భారత విజయం సులభమైంది. ఆఖరి రోజు ఆట ప్రారంభించిన మిగతా2లో...

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్


# కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

☛కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి ☛పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు

**గజ్వేల్,4,(పిసిడబ్ల్యూ న్యూస్):** కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడవద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరా దన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో



మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న మిగతా2లో...



## జార్ఖండ్ మాజీ సీఎం శిబు సోరెన్ కన్నుమూత

**జార్ఖండ్, ఆగస్టు 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తండ్రి శిబు సోరెన్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 81 ఏండ్లు. శిబు సోరెన్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది జూన్‌లో అనారోగ్యంతో ఢిల్లీలోని గంగారాం ఆసుపత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని శిబు సోరెన్ కుమారుడు హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు.

## తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన



**హైదరాబాద్,4,(పిసిడబ్ల్యూ న్యూస్):**అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిం చింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఏడవ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే మిగతా2లో...




## కేవలం బిసిలకే 42శాతం

# రిజర్వేషన్లు

- 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు




## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో

# రూ.84వేల కోట్ల అప్పు

- తుమ్మిడిహట్టి నుంచిమేడిగడ్డకు మార్పు
- రాజకీయాలకు తావు లేకుండా విచారణ
- జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కేమార్ రెడ్డి



**హైదరాబాద్, 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ. 84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ- అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. మిగతా2లో...

## జమ్ము కశ్మీరుకు రాష్ట్ర హెూదా

# పునరుద్ధరణ?

## - రాష్ట్రపతితో మోదీ-షా భేటీపై ఊహాగానాలు



**న్యూఢిల్లీ,ఆగస్టు 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంట వెంటనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కావడంతో జమ్ము కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించే విషయమై వీరు సమావేశం అయి ఉంటారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు వెల్లువెత్తాయి. జమ్ము కశ్మీరుకు చెందిన బీజేపీ అధ్యక్షుడితోపాటు మరి కొందరు నాయకులతో అమిత్ షా విడిగా సమావేశం కావడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. ఆరేళ్ల క్రితం ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసి జమ్ము కశ్మీరును కేంద్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడగొట్టింది. ప్రధాని మోదీ మంగళవారం ఎన్‌డీఏ మిగతా2లో...

## 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

### బిజెపి తీరుపై మండిపడ్డ మహేశ్ గౌడ్



**యాదాద్రి ఆగస్టు 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్ ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల మిగతా2లో...

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల

# సాధనే లక్ష్యం

- ఇందిరాపార్క్ వద్ద
- ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి
- నిరాకరణతో విరమణ



# ఉత్కంఠ భరిత పోరులో భారత్ విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఇంగ్లాండ్ జెమీ ఓవర్టన్ బౌండరీలతో రాణించాడు. అయితే సిరాజ్ వరుసగా జెమీ స్మిత్(2), ఓవర్టన్(9)లను ఔట్ చేసి భారత్‌కు ఊపునిచ్చాడు. తర్వాత ప్రసిధ్ కృష్ణ వేసిన స్టన్నింగ్ యార్కర్‌తో జోష్ టంగ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు.మ్యాచ్ ఉత్కంఠత అత్యంత స్థాయికి చేరగా,గాయంతో ఉన్న క్రిస్ వోక్స్ చివరి ప్రయత్నంగా బ్యాటింగ్‌కు దిగాడు. అట్కిన్సన్‌తో కలిసి స్కోరు ముందుకు తీసుకెళ్లాడు. అయితే అట్కిన్సన్ భారీ షాట్ కొట్టగా ఆకాష్ దీప్ క్యాచ్ మిస్ చేయడం సిక్సర్‌గా మారింది. మళ్లీ అట్కిన్సన్ స్ట్రైక్‌లోకి రాగా, ప్రసిధ్ బౌలింగ్‌లో మరికొన్ని పరుగులు వచ్చా యి. సిరాజ్ మళ్లీ దూకుడు చూపించి అట్కిన్సన్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో మ్యాచ్‌కు ముగింపు పలికింది. ఈ గెలుపుతో ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమమయ్యింది. ఈ సిరీస్ మొత్తంగా టెస్ట్ చరిత్రలోనే అత్యంత రసవత్తరమైన సిరీస్‌గా నిలిచింది.ఇది నిజమైన టెస్ట్ క్రికెట్‌కు నిదర్శనం.

# తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉందని, ఉదయం పూట ఎండ, మేఘాలతో వాతావరణం ఉంటుందని పేర్కొంది. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు ఉండొచ్చనిహెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం సూచించింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

## 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

## తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

**హైదరాబాద్,ఆగస్టు 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

# బిఆర్‌ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

**మహబూబ్‌నగర్,ఆగస్టు 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు- ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది - చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు-వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా - కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

# 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి


(మొదటి పేజీ తరువాయి)

అంశంపై మాట్లాడిన ఆయన.. బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీ కి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష..? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు- చెప్పారు. ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళ్లు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు- తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన-కై- పన్నెండు వందల మంది నాయకులు -ట్రైన్ ద్వారా ఢిల్లీ వెళుతున్నట్లు- తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

## ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష

## కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ



**హైదరాబాద్,4(పిసిడబ్ల్యూన్యూస్):** సమాజంలో సగభాగం బిసిలు ఉన్నారని, వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలని ఎంఎల్‌సి కవిత తెలిపారు. తెలంగాణ జాగృతి ఇవాళ చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఎంఎల్‌సి కవిత ధర్నా చౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళులర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ చెప్పినట్టుగా బిసిలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలని, ఆర్థిక అవకాశాలు రావాలన్నారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కావాలని కోరారు. కానీ తెలంగాణ ప్రభుత్వం బిజెపిపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని కవిత దుయ్యబట్టారు. ముస్లింలకు పది శాతం రిజర్వేషన్లు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలని కవిత డిమాండ్ చేశారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నా యని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యక లాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరా బాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్..

# కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చించి. ఈ కమిటీ- అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ-లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు

(మొదటి పేజీ తరువాయి)

రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ- 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటు-పై ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎ÷-లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు- అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ- వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు- కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ- మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ- నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ-లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ- పేర్కొంది'అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

**● అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం ● లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం ● అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన**



**హైదరాబాద్,ఆగస్టు 4,(పిసిడబ్ల్యూ న్యూస్):**కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలి పోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రా యాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామ ని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వే షంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపో ర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం అభిప్రాయపడ్డారు.

# జమ్ము కశ్మీరుకు రాష్ట్ర హోదా పునరుద్ధరణ?

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలతో కీలక సమావేశం నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు వార్షికోత్సవం జరగడానికి ముందు జరుగుతున్న ఈ వరుస సమావేశాల కారణంగా ఊహాగానాలకు ఆస్కారం ఏర్పడింది. ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్ముతో సమావేశమ య్యారు. ఈ భేటీ వివరాలు వెల్లడి కాకపోవడం గమనార్హం. రాష్ట్రపతితో మోదీ భేటీ ముగిసిన కొన్ని గంటల్లోనే హోం మంత్రి అమిత్ షా కూడా రాష్ట్రపతితో భేటీ అయ్యారు.

# హాస్పిటల్స్ మేనేజ్మెంట్ బాధ్యతగా వ్యవహరించాలి

### హనుమకొండ సీఐ మచ్చ శివ కుమార్



**హన్మకొండ ఆగస్టు 04(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ స్టేషన్ పరిధిలోని ఉన్న అన్ని హాస్పిటల్స్ పిఆర్ఓ మరియు మేనేజర్ లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పేషెంట్‌కి అవసరం లేకపోయినా ఖరీదైన స్కాన్లు, బ్లడ్ టెస్టులు చేయించడంమందులు, సేవలు తీసుకోకపోయినా వాటికి బిల్లులు తయారు చేయడంసాధారణ వాడుక గదులను ఐసియూ అని చూపించడంఎక్కువ డబ్బు వసూలు చేయడం, అసలు డాక్టర్లను కాకుండా ట్రైనింగ్ డాక్టర్లతో చికిత్స చేయించడం, రోగికి, కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం ఇవ్వకపోవడం వంటి వాటికి పాల్పడినట్టు పిర్యాదు వస్తే కేసులు నమోదు చేసి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు తప్పని సరిగా కింది విషయాలు ముఖ్యంగా గుర్తుంచుకోవాలి. పేషెంట్స్ ఎల్లప్పుడూ బిల్లులు, ప్రిస్క్రిప్షన్లు తీసుకోవాలి.ముఖ్యంగా పెద్ద చికిత్సల విషయంలో రెండో అభిప్రాయం తీసుకోవాలని, హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌కి లేఖ లేదా ఈమెయిల్ రూపంలో ఫిర్యాదు చేయాలి. జిల్లా ఆరోగ్య అధికారులు లేదా హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి ఫిర్యాదు చేయవచ్చునని ఆరోగ్య శాఖ అధికారులను సంప్రదించాలి. ఏదైనా మీకు అన్యాయం జరిగినట్టు అనిపిస్తే జిల్లా కలెక్టర్ లేదా డి యం ఆఫీసులో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు అదే కాకుండా ముఖ్యంగా హాస్పటల్ ముందు ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు వారి వాహనాలను మరియు ఆసుపత్రి అంబులెన్స్ లను రోడ్డు పై అడ్డగోలుగా పెడుతున్నారని ఆ విధంగా ఇతర ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారని చెప్పారు ఆస్పత్రి వద్ద ఏదైనా పేషెంట్ విషయంలో గొడవ జరిగితే ముందే పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని కోరారు ఆస్పత్రిలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని రోడ్డు వైపు కూడా కెమెరాలు ఉండేటట్టు చూడాలని కోరారు.

# ప్రజలే గద్దరన్న వారసులు

### ● ఈ నెల 6న గద్దరన్న ద్వితీయ వర్ధంతి ● డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**హనుమకొండ ఆగస్టు 04(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజాయుద్ధ నౌక గద్దరన్న ద్వితీయ వర్ధంతి సభను విజయవంతం చేయాలని, ప్రజలే ప్రజా యద్ధ నౌక గద్దరన్న వారసులని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు హనుమకొండ అంబేడ్కర్ విగ్రహం వద్ద గద్దరన్న ద్వితీయ వర్ధంతిని విజయవంతం చేయాలని వర్ధంతి సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఈ నెల 6న గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదు లోని రవీంద్ర భారతి లో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం వరకు ప్రజా యుద్దనౌక గద్దరన్న ద్వితీయ వర్ధంతి సభను నిర్వహించనున్నారన్నారు.గద్దరన్న వర్ధంతి సభకు కవులు, కళాకారులు, విద్యార్థులు మేధావులు అంబేడ్కర్ వాధులు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, కార్మిక కర్షకులు బహుజన విప్లవ సానుభూతి పరులు పెద్ద ఎత్తున్న హాజరవుతున్న క్రమంలో మనం కుడా బాగస్వామ్యమై బహుజన విప్లవ వీరునికి నీలి నివాళులతో శ్రద్ధాంజలి ఘటించడానికి పెద్ద ఎత్తున హాజరు కావాలని ప్రతి ఒక్కరికి డిబిఎఫ్ మిగతా ప్రజాసంఘాల తరపున విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్, కెయూ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, న్యాయవాది కలకొటి మహేందర్, నాయకులు యం. సుదర్శన్, రాజు, కిరణ్, సదానందంలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు పై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలి

### ● లోక్ సభలో గమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హన్మకొండ ఆగస్టు 04(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని ఎంపీ గుర్తు చేశారు. లోక్ సభ వర్షాకాల సమావేశాల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమి, మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. "హైదరాబాద్‌లో ఇప్పటికే ఐఎస్ బి, ఐ ఐ టి హైదరాబాద్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఐ ఐ ఎం ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందని ఎంపీ పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ స్పందిస్తూ – ప్రస్తుతం హైదరాబాదులో ఐ ఐ ఎం స్థాపనకు ఎటువంటి ప్రతిపాదన కేంద్రం వద్ద పరిశీలనలో లేదని చెప్పారు. దేశంలో ఇప్పటికే 21 ఐ ఐ ఎం లు ఉన్నాయని వివరించారు.కేంద్రం స్పందన పై వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని యువతకు మంచి మేనేజ్‌మెంట్ విద్య అవసరం ఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం శక్తివంతమైన వృద్ధిని కొనసాగించడానికి, పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడానికి నాణ్యమైన మానవ వనరుల అవసరం కీలకంగా మారిందన్నారు.ఇండస్ట్రియల్, ఇన్నోవేషన్, స్టార్ట్ అప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వాటి డిమాండ్ లను తీర్చేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి



తెలంగాణ రాష్ట్రానికి తప్పనిసరి ఐ ఐ ఎం మంజూరు చేయాలని వరంగల్ ఎంపీ కోరారు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీ కరణ చట్టం 2014, సెక్షన్ 93 ప్రకారం అపాయింటెడ్ డే నుంచి 10 ఏళ్ల వ్యవధిలో వారసత్వ రాష్ట్రాల పురోగతి, స్థిరమైన అభివృద్ధి కోసం షెడ్యూల్ 13 లో పేర్కొన్న విధంగా తెలంగాణలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# వరంగల్‌లో అన్ని వర్గాలకు సమాన న్యాయం చేయడమే లక్ష్యం



### - మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**హనుమకొండ, ఆగస్టు 04 (పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ తూర్పు నియోజక వర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే కొండా దంపతుల లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖతో కొండా మురళి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ప్రజలు ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని, ఈ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు పూర్తి నమ్మకం కలిగిందని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజక వర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసన సభలో బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపితే చట్టబద్ధత కల్పించకుండా ప్రజలను మభ్య పెట్టడానికి బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలు ధర్నాలు చేస్తున్నారన్నారు బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు బీసీల పై ప్రేమ ఉంటే వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్ బిల్లుకు చట్ట బద్ధత కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి డిమాండ్ చేశారు.

# ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వగలరు



**హన్మకొండ ఆగస్టు 04(పిసిడబ్ల్యు న్యూస్):** తేదీ 3-8-2025 రోజున ఉదయం 3 గంటల నుండి 4 గంటల సమయంలో వరంగల్ రైల్వే స్టేషన్ ముందు గల వరంగల్ బస్ స్టాండ్ లో 14 నెలల బీహార్ కు చెందిన అమ్మాయి చిన్న పాప పేరు (సిరిస్టీ) తన తండ్రి ప్రక్కన పడుకొని ఉండగా పాప కనిపించ లేదు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్టుగా అనుమానం ఉన్నది. పాప గుండ్రని మొఖము నీలం రంగు కలిగిన ఫ్రాక్ ధరించి ఉన్నది. ఎవరి ఇంటిలోనైనా ఎవరి వద్దనైనా కనిపించినచొ పాప ఆచూకీ ఈ క్రింద తెలిపిన అడ్రస్‌కు సమాచారం అందిస్తే వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.ఇన్స్పెక్టర్ ఇంతజార్ గంజ్ పోలీస్ స్టేషన్ వరంగల్ పోలీస్ కమిషనరేట్.సెల్ నం.8712685118, 8712685007, 8712685096, 8712685096 లకు సమాచారం ఇవ్వగలరు.

# ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటా..

### ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్



**పరకాల, ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామ కోశాధికారి గోపరాజు లింగస్వామి బాపమ్మ గోపరాజు బుచ్చమ్మ మన నుండి దూరమైన విషయాన్ని తెలుసుకొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి(కాంటెస్టెడ్ ఎమ్మెల్యే) అముదాలపెల్లి మల్లేశం గౌడ్ పార్థిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ఓదార్చి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోడెల సతీష్, ఏదునూరి లింగన్న,రాపర్తిశ్రీధర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన సింగరేణి కాలరీస్ అంబులెన్స్ డ్రైవర్



**హన్మకొండ ఆగస్టు 04(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు అశోక జంక్షన్ పరిసరాల్లో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సింగరేణి కాలరీస్ సంబంధించిన అంబులెన్స్ డ్రైవర్ ని ట్రాఫిక్ పోలీసులు పరీక్ష చేయగా, సదరు అంబులెన్స్ డ్రైవర్ సైతం మద్యం సేవించి వాహనం నడపటంతో ఒక్కసారిగా ట్రాఫిక్ పోలీసులు కంగుతిన్నారు. ప్రమాదం లో వున్న వారిలో చికిత్స కోసం హాస్పటల్ తరలించాల్సిన అంబులెన్సు డ్రైవర్ సూరపాక ప్రశాంత్ మద్యం సేవించి వేగంగా అంబులెన్సు నడపటం ద్వారా ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరిగేవోని ఒక్కసారిగా ట్రాఫిక్ పోలీసులు దీనితో అంబులెన్స్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సి. ఐ సీతారెడ్డి తెలిపారు.

# నూతనంగా హాసన్‌పర్తి ఎంపిడిఓగా పదవి భాధ్యతలు స్వీకరించిన చంద్రగిరి రవి

### ● స్వాగతం పలికిన పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ఉద్యోగులు



**హన్మకొండ ఆగస్టు 04(పిసిడబ్ల్యు న్యూస్):** హాసన్ పర్తి ఎంపిడిఓ గా నూతనంగా పదవి భాధ్యతలు స్వీకరించిన చంద్రగిరి రవిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపిఓ కట్ల కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండ్లపెల్లి వెంకన్న గౌడ్, కారోబార్, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం, జిల్లా జేఏసీ అద్యక్షులు తగరం శివ, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు మేడ యాదగిరి, ఉపాధ్యక్షులు ప్రభ, ప్రధాన కార్యదర్శి హరిత, కోశాధికారి హేమలత, మండల అధ్యక్షులు రవీందర్, తిరుపతి, తబ్సుం, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 181 అర్జీలు



**హనుమకొండ ఆగస్టు 04(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 181అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీలపై కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అప్పటికప్పుడే జిల్లా అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు మనోధైర్యాన్ని భద్రత భరోసా కల్పిస్తా..:కీసర సిఐ ఆంజనేయులు

**- నూతన సిఐ ఆంజనేయులును సన్మానించిన ఆర్ జి కే కాలనీ మాల సంఘం సభ్యులు**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆగస్టు 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించినటువంటి సిఐ అర్వపల్లి ఆంజనేయులు ను ఆదివారం రోజున ఆర్ జి కే కాలనీ మాల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా మాల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... కాలనీ లోని పలు సమస్యలు తీర్చాలని,ప్రజలకు మనోధైర్యాన్ని భద్రత భరోసా తో పాటు ముక్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. పోలీసు శాఖ అంటే శ్రీరామరక్ష లాగా ఉండాలని నూతన సిఐ ఆంజనేయులు ని కోరడం జరిగింది.జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశు రాం,దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు అరిగ నాగరాజు,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ,ఆర్ జి కే కాలనీ మాల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ సానాది సాయి బాబ, కాలనీ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాధాకృష్ణ,మాల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు దుబాయ్ రాజు,మాల సంఘం కమిటీ సభ్యులు కె.వి రావు,గ్యాస్ వెంకటేష్, జనార్దన్,గాలి శ్రీను,మాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఉత్తెం కుమార్ ఎన్నిక



**రామడుగు ఆగస్టు 04(పిసిడబ్ల్యూ న్యూస్):**రామడుగు మండల కేంద్రంలో శ్రీ రామాంజనేయ ఆటో యూనియన్ సభ్యుల సమక్షంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో ఉత్తెం కుమార్ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు గౌరవ అధ్యక్షులుగా కర్నే శ్రీను, ఉపాధ్యక్షుడిగా చందా అనిల్, కార్యదర్శిగా ఉత్తెం మల్లేశం, ఖజానాదారుడుగా ఉత్తెం సాగర్, సహాయ కార్యదర్శిగా అనుపురం మల్లేశం, సలహాదారుగా మామిడి కుమార్, పెసరి కనకరాజు, పంజాల శ్రీను, కార్యవర్గ సభ్యులుగా గోపు అనంతరెడ్డి, బోలుమల్ల రవి, మామిడి కనకరాజు, మొలుగూరి రాజు, గాదం మహేష్, జిట్టవేణి కనకరాజు లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ఉత్తెం కుమార్ మాట్లాడుతూ యూనియన్ సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ఆటో డ్రైవర్ల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతాను. ప్రభుత్వం అందించే అన్ని రకాల లబ్ధులు ఆటో డ్రైవర్లకు చేర్చేలా కృషి చేస్తానని తెలిపారు. డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడంలో సమర్థవంతంగా ముందడుగు వేస్తానని చెప్పారు.

## పాఠశాలను సందర్శించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, ఆగస్టు 4 (పీసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ను భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సందర్శించి భోజన వసతులపై ఆరా తీశారు విద్యార్థులకు కలుగుతున్న సమస్యలపై దృష్టి సాధించి విద్యార్థుల కోసమో వండిన వంటకాలను పరిశీలించారు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని వార్డెన్ బిక్షపతి కి ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ. చిలకల రాయ కొమురు. శ్రీనివాస్. రవి రాజులు తదితరులు పాల్గొన్నారు



## డ్రోన్‌తో నానో యూరియా పిచికారీ: రైతులకు అవగాహన

**● సహాయ వ్యవసాయ సంచాలకులు గుండా సునీత**






**హుజూరాబాద్,ఆగస్టు 5(పిసిడబ్ల్యూ న్యూస్):**ఖరీఫ్ సాగు నేపథ్యంలో హుజూరాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలో గగనతల వాహనాల (డ్రోన్ల) ద్వారా నానో యూరియాను పిచికారీ చేయడంపై రైతులకు అవగాహన కల్పించారు.సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి గుండా సునీత సూచనల మేరకు ఐఎఫ్ఎఫ్‌సీఓ సంస్థ ఈ ప్రదర్శన నిర్వహించింది.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత మాట్లాడుతూ, నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ద్రవరూపంలో ఉండే ఈ ఎరువు, సాధారణ యూరియాతో పోలిస్తే పంట దిగుబడిని 8 శాతం వరకు పెంచుతుందని తెలిపారు. ఇది తక్కువ మోతాదులో సరిపోవడం వల్ల ఖర్చు ఆదా అవుతుందని, పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని ఆమె చెప్పారు.సాధారణ యూరియాకు ప్రత్యామ్నాయంగా రైజోబియం, అజోటోబాక్టర్ వంటి జీవ ఎరువులను వాడాలని ఆమె రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులు నానో యూరియా వినియోగంపై ఆసక్తి చూపించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సునీతతో పాటు, ఐఎఫ్ఎఫ్‌సీఓ అమ్మకాల నిర్వాహకుడు బాలాజీ, మండల వ్యవసాయ అధికారి భూమి రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారిణి అనూష, చిన్మయి రైతుల ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధి పరమేశ్వర్ పాల్గొన్నారు.

## గద్దర్ వర్ధంతి సభను విజయవంతం చేయాలి

**● తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శనిగరం బాబ్జి పిలుపు**




**హుజూరాబాద్,ఆగస్టు 5(పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండో వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 8న హుజురాబాద్‌లోని సిటీ సెంట్రల్ హాల్‌లో ఒక ప్రత్యేక సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శనిగరం బాబ్జి పిలుపునిచ్చారు.పీడిత, తాడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్‌కు ఈ సభ ద్వారా ఘన నివాళులు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి గద్దర్ కుమార్తె, తెలంగాణ సాంస్కృతి సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. అలాగే, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసిం ప్రధాన వక్తగా పాల్గొంటారు.సభకు ముందు, పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కళాకారులు గద్దర్‌కు ఆట, పాటల రూపంలో నివాళి అర్పిస్తారు. అనంతరం అక్కడి నుంచి సిటీ సెంట్రల్ హాల్ వరకు ర్యాలీగా వెళ్తారు. ఈ కార్యక్రమాలలో కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, విద్యావంతులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని గద్దర్ ఆశయాలను స్మరించుకోవాలని బాబ్జి కోరారు.

## వన మహోత్సవంలో మొక్కల లక్ష్య సాధనకు కృషిచేయాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**హన్మకొండ ఆగస్టు 04(పిసిడబ్ల్యు న్యూస్):** వన మహోత్సవంలో మొక్కల లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అందుకు అధికారులు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు లో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం పై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష నిర్వహించారు. 2025-26 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారీగా వన మహోత్సవం లో నాటాల్సిన మొక్కల లక్ష్యాలు, సాధించిన ప్రగతి పై సమీక్షించి, జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరానికి వన మహోత్సవం లో భాగంగా జిల్లా లక్ష్యం 31 లక్షల 4 వేల 272 కాగా ఇప్పటి వరకు 10 లక్షల 87 వేల 11 మొక్కలు నాటి 9 లక్షల 8 వేల 272 మొక్కలకు జియో ట్యాగింగ్ చేసినట్లు, నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేస్తూ వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 5 లక్షల 61 వేల 115 మొక్కలు ఇంటింటికి పంపిణీ చేయబడ్డాయి. ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. సంక్షేమ హాస్టల్ పరిధిలో కిచెన్ షడ్ మొక్కలు, అశోక, బోగేన్విలియన్, ఉసిరి, కరివేప, గోరింటాకు, కదంబ చెట్లు, ముఖ్యంగా అవకాడో తదితర పండ్ల మొక్కలు, వేప, రాల చెట్టు, జామ, సీతాఫలం, మామిడి తదితర చెట్లను నాటాలని, కలెక్టర్ పలు సూచనలు చేశారు. మహా నగరపాలక సంస్థ, పురపాలకల ఆధ్వర్యంలో కూడా లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని ఆదేశించారు. తదుపరి నిర్వహించే సమావేశానికి కేటాయించిన లక్ష్యాలను ఆయా శాఖలు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఎఫ్ఓ కృష్ణమాచారి, డిఆర్ఓ విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, డి సి ఓ నీరజ, డి డబ్ల్యు ఓ రాజమణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యాధికారి (ఎంఈఓ)పై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పీపుల్స్ డెమొక్రటిక్ స్టూడెంట్స్



**హుజురాబాద్/శంకరపట్నం ఆగస్టు 5(పిసిడబ్ల్యూ న్యూస్):** విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు మద్దతు ఇస్తున్న శంకరపట్నం మండల విద్యాధికారి (ఎంఈఓ)పై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పీపుల్స్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ (పీడీఎస్‌యూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ... శంకరపట్నంలోని ఆల్ఫ్రెడ్ నోబెల్ స్కూల్ యాజమాన్యం గత నాలుగేళ్లుగా విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. దీనిపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇది ప్రైవేట్ పాఠశాలలకు ఎంఈఓ మద్దతు ఇస్తున్నారనడానికి నిదర్శనమని అన్నారు.అందువల్ల, ఆల్ఫ్రెడ్ నోబెల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని, అదే విధంగా విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంఈఓను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పీడీఎస్‌యూ నగర నాయకులు జింక గణేష్తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం మరిన్ని వసతి గృహాలు ఏర్పాటు చేయాలి: పీడీఎస్యూ



**హుజురాబాద్/కరీంనగర్ ఆగస్టు 5(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్‌లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ, వారికి సరిపడా సంక్షేమ వసతి గృహాలు లేవని పీడీఎస్యూ పేర్కొంది. విద్యార్థులకు అవసరమైన బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కోరుతూ పీడీఎస్యూ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పీడీఎస్యూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ, సరిపడా వసతి గృహాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉన్న హాస్టళ్లలో కూడా సరైన సౌకర్యాలు లేవని, దీని కారణంగా చాలామంది విద్యార్థులు ప్రైవేటు హాస్టళ్లలో అధిక ఫీజులు చెల్లించలేక చదువు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని హాస్టళ్లలో సీట్ల సంఖ్యను పెంచాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కొత్తగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో నూతనంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర, బాలికల కళాశాల హాస్టళ్లను (ఎస్ఎంహెచ్) నిర్మించాలని, ఈ దిశగా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు కాంసారపు రవితేజ, జిల్లా నాయకులు ఎండీ అస్లాం, బాబు, రాకేష్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ మేకల ప్రభాకర్ యాదవ్




**రామడుగు, ఆగస్టు 0 4 (పిసిడబ్ల్యూన్యూస్):** రామడుగుమండలంలోని కొరటపెల్లి గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని పరిసరాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ మేకల ప్రభాకర్ యాదవ్ వారి స్వంత ఖర్చుల తో జేసిబి ద్వారా పాఠశాల ఆవరణలను చదును చెపిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు అంటే ప్రభుత్వానికి చిన్న చూపు గా మారిందని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు చదువుకోవాలని,ప్రవైట్ విద్య సంస్థల్లో అధిక ఫీజుల ద్వారా తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.కనీసం ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా,మండల అధికార యంత్రాంగం కనీసం ఒక్క విద్యార్థిని ని కూడా చేరే విధంగా చేయకపోకడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలుకల్పించి,విద్యార్థులను ప్రభుత్వ బడి లో చదివే విధంగా చేయాలని వారు కోరారు.



# చిన్నారులను ఆశీర్వదించిన ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం మునిపల్లి మండలంలోని పోల్కంపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని సంగమేశ్వర్ సోదరుడు బోయిని అన్నపూర్ణ ఆంజనేయులు దంపతుల చిన్నారులకు నూతన వస్త్రాలంకరణ మహెూత్సవము సదాశివపేటలోని SVS ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్, మునిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి మీనాక్షి సాయికుమార్,మాజీ ఎంపీపీ శైలజ శివ శంకర్, మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమంతురి శశి కుమార్, మునిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు ఆనందరావు, బండారి పాండు మైనార్టీ అధ్యక్షులు శీలపల్లి మౌలానా,మండల నాయకులు పిల్లోడి నాగేష్, AMC మాజీ డైరెక్టర్ కుమ్మరి శేఖర్,పోలీస్ వీరన్న,శ్రీకాంత్, నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఒక వరం లాంటిది

- ఆరోగ్య మిత్ర.గుర్రం రాజమౌళి



**చిట్యాల, ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పేద ప్రజలకు దారిద్ర రేఖకు దిగువన గల కుటుంబాలకు సంజీవని లాంటిదని మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్యమిత్ర గుర్రపు రాజమౌళి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మండలంలోని ఒడితల గ్రామంలోని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద గుండె ఆపరేషన్ చేయించుకున్న రోగిని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ అధికారుల ఆదేశాల మేరకు కలిశారు.ఒడితల గ్రామానికి చెందిన చింతల సుధాకర్ (42) గత కొన్ని సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతూ గత నెలలో తనకు గల రేషన్ కార్డు ఆధార్ కార్డు ను తీసుకొని వరంగల్ పట్టణంలో హంటర్ రోడ్ లో గల మెడికవర్ హాస్పిటల్ కి వెళ్ళగా హాస్పటల్ వైద్యులు పరీక్షించి ఆయనకు గల గుండె సంబంధిత వ్యాధి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద కవర్ అవుతుందని తెలిపి ఆయనకు ఉచితంగా లక్షలు విలువ చేసే గుండె ఆపరేషన్ బైపాస్ సర్జరీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా పేషంట్ చింతల సుధాకర్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వల్ల పునర్జన్మ పొందానని నా వద్ద ఆపరేషన్ కోసం హాస్పటల్ వారు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటు ఉచిత భోజనం వసతి కల్పించారని అలాగే బస్సు చార్జీలు కూడా ఇచ్చారని తెలిపారు. అనంతరం ఆరోగ్య మిత్ర గుర్రం రాజమౌళి మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ఉచితంగానే అందిస్తుందని దీంతో అనేక మందికి పునర్జన్మ లభిస్తుందని ఆరోగ్య మిత్ర గుర్రం రాజమౌళి తెలిపారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కుమ్మరి బస్వరాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. **శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో జి ఎమ్ ఆర్.** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొని, అనంతరం ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నాగేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలి

- అసెంబ్లీలోని గాంధీ విగ్రహం ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మెరుపు ధర్నా.
- పాల్గొన్న సంగారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యేలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి 2023 ఎన్నికల్లో విజయం సాధించి,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయగానే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్పీకర్ ను కలిసేందుకు అపాయింట్ మెంట్ తీసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. కానీ అసెంబ్లీ లో స్పీకర్ అందుబాటులో లేక పోవడంతో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రతినిధి బృందం. సోమవారం ఉదయం 11 గంటలకు స్పీకర్ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో సమయానికి అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్,గంగుల కమలాకర్,కె.పి వివేకా నంద,చింతా ప్రభాకర్,మాణిక్ రావు, సుధీర్ రెడ్డి,కాలేరు వెంకటేష్,పాడి కౌశిక్ రెడ్డి,అనిల్ జాదవ్, ముఠా గోపాల్, విజయుడు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

- పాల్గొన్న ఎమ్మెల్సీ అంజి రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం గుమ్మడిదలలో ఇంటింటికి బీజేపీ అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కార్యక్రమానంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ దేశంలో గత 11 ఏండ్ల గా ప్రజలకు అవినీతి రహిత, సుపరిపాలన అందుతుంది.మహా సంపర్క్ అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యం చేయండి అంటూ కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ మోస పూరిత ఆరు గ్యారెంటీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది. మహిళలు, రైతులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుంది.గతంలో ప్రభుత్వం రూ.100 పంపిస్తే లబ్ధిదారులకు రూ.25 అందేవి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మోదీ కృషితో పూర్తి పారదర్శకంగా ఎలాంటి అవినీతికి తావులేకుండా డీ బీ టీ ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలువడం ఖాయం. కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలు ప్రజల నమ్మకాన్ని కోల్పోయారు అని ఎద్దేవా చేశారు.ప్రజలు ఆ రెండు పార్టీలను నమ్మే పరిస్థితి లేదు.రాష్టంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు.స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తుంది.బీసీ రిజర్వేషన్లు తెర పైకి తెచ్చి ఓట్లు దండుకోవాలని ప్రయత్నం చేస్తుంది.బీసీ రిజర్వేషన్లకు బీజేపీ ఇప్పటికీ మద్దతు ఉంటది.రిజర్వేషన్ పేరుతో బీసీ బిడ్డలకు అన్యాయం చేస్తే బీజేపీ ఊరుకోదు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు ఐ లేష్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి,యాదగిరి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోల్ భం కావడి యాత్ర కార్యక్రమం

- పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్
- మహా ప్రసాద వితరణ చేసిన పృథ్వీరాజ్





శ్రావణ మాసం పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో నిర్వహించిన బోల్ భం కావడి యాత్ర కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, మరియు మహాప్రసాదాన్ని వితరణ చేశారు. శ్రావణ మాసం ఆరంభాన్ని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణంలోని అల్విన్ కాలనీలో ఒడిశా వాసుల ఆధ్వర్యంలో శివనామస్మరణతో నిండిన బోల్ భం కావడి యాత్ర నిర్వహించబడింది. ఈ యాత్ర భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది. ఇంద్రేశం గ్రామంలోని శివాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ఆలయ ఘంటాధ్వనులు, భజనలు, డప్పులు, శంఖనాదాలతో సాగింది. భక్తులు "భం భం భోలే... హర హర మహాదేవ శంభో శంకర" అంటూ శివుని నామస్మరణలో పాల్గొన్నారు. పవిత్ర గంగ జలాన్ని మోస్తూ, కావడిని భుజాన వేసుకుని అల్విన్ కాలనీ శివాలయం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు స్వయంగా మహాప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ పటాన్చెరు అనేది మినీ ఇండియా లాంటిది, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ ఐక్యతతో నివసిస్తున్నారు. శ్రావణ మాసం కాలంలో ఒడిశా వాసులు భక్తితో నిర్వహించిన ఈ బోల్ భం కావడి యాత్ర ఎంతో పవిత్రతను ప్రతిబింబిస్తోంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది, అని తెలిపారు.ఈ యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఒడిశా సంఘ సభ్యులు, స్వయంసేవకులు, యువతకు స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



**చిట్యాల, ఆగస్టు 4 (పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా గడపగడపకు బిజెపి సంక్షేమ పథకాలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలుసాని తిరుపతిరావు విచ్చేసి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టడం జరిగిందని పేద ప్రజల కోసం ముద్ర లోన్లు ఇంటింటికి ఎల్ఈడి బల్బులు సౌకర్యం సులభతరంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బూటక హామీలతోని దేశంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు నోచుకోలేని హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చి ఏ ఒక్కటి కూడా ఇంతవరకు సరిగా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తా ఉన్నది కావున ప్రజలందరూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు.జిల్లా మండల నాయకులు సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, సుధ ల వెంకటరాజ వీరు, సుదగాని శ్రీనివాస్ ,నల్ల శ్రీనివాస్ రెడ్డి, మైదాం శ్రీకాంత్, గొపగాని స్వామి, మారత అశోక్ ,అనుపమ మహేష్, గొప గాని రాజు, మాదారపు రాజు ,రాజేష్, చెన్నవేని సంపత్, కదం రాజు, కేంసారపు ప్రభాకర్, ఆ వంచ రాజు, తీగల వంశీ,, అశోక్ చారి, శివారెడ్డి, చింతల రాజేందర్ ,జూనువల వివేక్, తొట్ల మహేష్, జంజర్ల కుమార్, కల్వచర్ల కిషోర్, చెప్పాలా రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు గంటల నీటి విడుదలకు నలుగురు మంత్రులు

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్**



**రామడుగు, ఆగస్టు 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ నిన్న రామడుగు మండలంలో మంత్రుల పర్యటన సందర్భంగా వచ్చిన మంత్రులకు కనీసం మండలం లోని నియోజకవర్గ పరిధిలోని సమస్యలు పట్ల మంత్రుల కు,ఇక్కడి శాసనసభ్యుడికి అవగాహన లేదని వారు ఎద్దేవా చేశారు.స్థానిక సమస్యలను మంత్రుల దృష్టి కి గౌరవ ఎమ్మెల్యే తీసుకెళ్లాకపోవడం శోచనీయంశం అని,స్థానిక ఎమ్మెల్యే కి నియోజకవర్గ పరిధిలోని సమస్యల పట్ల కనీసం అవగాహన లేదని అన్నారు.మండల కేంద్రంలో ని బ్రిడ్జి కి ఇరువైపులా భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం కోసం మంత్రుల వద్దకు వెళ్ళడానికి ప్రయత్నించిన రైతులను అక్రమంగా అరెస్టు చేసి పొలీస్ స్టేషన్ల చుట్టూ తింపరని,రైతులను నేరస్థులు గా చూడటం ఏంటని ఆగ్రహం వ్యక్తంచేశారు.అభివృద్ధి కోసం వారి భూములను ఇవ్వడం నేరమా అని ప్రశ్నించారు.ప్రతి పక్షాల పట్ల దురుసుగా మాట్లాడం కాదు,మీకు చాతనవుతే నియోజకవర్గ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి చూపండి అని హితబోధ చేశారు.కేవలం నాలుగు గంటలు మాత్రమే నీటిని విడుదల చేసి ఆపడం ఏంటని ప్రశ్నించారు.రైతులకు నీటి సరఫరా తిరిగి విడుదల చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొలపురి రమేష్,సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శివ,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిలు ఎడవెల్లి లక్ష్మణ్,దయ్యాల రాజు,ఐటి సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్, వేముల శ్రీనివాస్ దయ్యాల వీరమల్లు, పురంశెట్టి మల్లేశం,లంక నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖాధికారికి మాత్రం పట్టింపే లేకపోవడం విచారకరం



**● జర్నలిస్టల పట్ల ఇంత నిర్లక్ష్యమా...!!**
**● అధికారులకు, జర్నలిస్టలకు మధ్య ఉండాల్సిన స్థాయిలో సమన్వయం లేదు ● టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్**

**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు04(పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజురాయితీ వర్తించే విధంగా ప్రతి సంవత్సరం జిల్లావిద్యాశాఖాధికారి ఉత్తర్వులు ఇస్తారు. ఎప్పటిలాగే అదే రీతిగా లేఖ ఇవ్వమని ఈ సంవత్సరం కూడా కోరడం జరిగింది, దాదాపుగా అన్ని జర్నలిస్ట్ సంఘాలు జిల్లా కలెక్టర్ కి, జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రాలు ఇచ్చి నెలలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. రాష్ట్రంలోని దాదాపుగా ప్రతి జిల్లాలోనూ జిల్లావిద్యాశాఖాధికారులు ఫీజరాయితీకి సంబంధించిన లేఖలు ఇచ్చిన మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారికి మాత్రం పట్టింపే లేకపోవడం విచారకరం.మహబూబాబాద్ జిల్లాలో ఇప్పటికే అధికారులకు, జర్నలిస్ట్ లకు మధ్య ఉండాల్సిన స్థాయిలో సమన్వయం లేదు. తమ పిల్లల చదువులకు అంతో ఇంతో ఉపయోగపడుతుందని, తమకు కొంతమేర ఆర్ధికభారం తగ్గుతుందని భావిస్తున్న ఈ..లేఖ విషయంలో చేస్తున్న తాత్సారం మూలంగా మరింత దూరం పెరిగే అవకాశం లేకపోలేదు.ఫీజురాయితీకి సంబంధించిన లేఖను అసలు ఇస్తారా, ఇవ్వరా.., ఏదో ఒకటి తేల్చి చెప్పండి. సాధ్యం అయితే ఇస్తామని చెప్పండి, సాధ్యం కాకుంటే అదైనా చెప్పండి, కానీ.. జర్నలిస్ట్ ల పట్ల, వారి కనీస డిమాండ్ పట్ల నిర్లక్ష్యంగా మాత్రం ప్రవర్తించకండని కోరుతున్నాం. ఇప్పటికే అనేకసార్లు అధికారులను కలిసిన.., సాకులు చెప్పడమే తప్ప ఫలితంలేకపోవడంతో జరుగుతున్న విషయం జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ సోదరులందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతోనే వెల్లడిస్తున్నాము.జిల్లా అధికారులకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం మీరు లేఖ ఇస్తే దన్యవాదాలు చెబుతాం. సాధ్యం కాదని చెపితే మా.. భవిష్యత్ కార్యాచరణను మేము నిర్ణయించుకుంటాం.

# పెండింగ్‌లో కల్యాణ లక్ష్మి దరఖాస్తులు

**● చెక్కుల కోసం ఎదురుచూపులు**
**● దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని వైనంగా మారింది ● పెండింగ్ కారణాలు లబ్ధిదారులకు తెలియక ఇబ్బందులు**

**కురవి, ఆగస్టు 04(పి.సి.డబ్ల్యూ న్యూస్):**దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించని వైనంగా మారింది. పేదింటి ఆడబిడ్డల కళ్యాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొంత ఆదుకోవాలనే లక్ష్యంతో కల్యాణ లక్ష్మి పథకాన్ని 2014 నుంచి అమలు చేస్తుంది. ఆడబిడ్డల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలై ప్రభుత్వం ఇచ్చే కొంత డబ్బు కోసం ఆడబిడ్డల కన్నతల్లులు కల్యాణ లక్ష్మి , షాదీముబారక్ పథకం కింద వచ్చే నగదు కోసం ఎదురుచూస్తున్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణం చేసుకున్న ఆడబిడ్డలను ఆదుకోవడానికి రూ.1, 00, 116 లక్ష చెక్కుల రూపంలో అందజేస్తుంది. అయితే కురవి మండలంలో కళ్యాణాలు జరిగి ప్రభుత్వం ఇచ్చే నగదు కోసం తహసిల్దార్ కార్యాలయంలో కన్న తల్లులు కల్యాణ లక్ష్మి పథకం కోసం దరఖాస్తులు చేసుకున్నారు. గత కొన్ని నెలల నుంచి లబ్ధి కల్యాణ లక్ష్మి పథకం కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను అధికారులు పరిశీలించి సంబంధిత ఉన్నత అధికారులకు స్థానిక ఎమ్మెల్యేకు అతి దరఖాస్తులను పంపించాల్సి ఉంటుంది. గత ఎనిమిది నెలల నుంచి దరఖాస్తులను కల్యాణ లక్ష్మి దరఖాస్తులు పెండింగ్ లోనే ఉంటున్నాయి. వాటిని పరిశీలించి తప్పు ఒప్పులు ఏమైనా ఉంటే సంబంధిత దరఖాస్తుదారుల ఫోన్ నెంబర్లకు సమాచారం అందజేసి వాటిని సరిదిద్దే కార్యక్రమాన్ని చేయాల్సి ఉంటుంది. కొందరు లబ్ధిదారుల దరఖాస్తులను 2022, 2023 , 2024. సంవత్సరాల్లో తహసిల్దార్ కార్యాలయానికి సమర్పించారు. కొన్ని గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి దరఖాస్తుదారులు 2022, 2023లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ వాటిని పరిశీలించి మూలన పడేసినట్లు సమాచారం. పార్ట్ ని ఎందుకు చాలా ఏళ్ల నుంచి పెండింగ్లో పెట్టారు అనేది అధికారులు లబ్ధిదారులకు తెలియజేయాల్సి ఉండగా చేయకుండానే దరఖాస్తులను పెండింగ్



లోనే ఉంచారు. చాలా ఏళ్ల నుంచి దరఖాస్తు చేస్తున్న కన్నతల్లులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు కరిగేలా తిరుగుతున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కళ్యాణ లక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న కన్నతల్లి కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి వేసారి పోయి ఇక ఈ డబ్బులు రావని నిర్ధారించుకుని గమ్మున ఉన్నారు. కొందరు లబ్ధిదారులు కార్యాలయంలోని కొందరు అధికారులను దరఖాస్తుల గురించి అడిగితే పరిశీలిస్తున్నాం అనే సమాధానం ఇస్తున్నారు. బానోత్ సరిత (కురవి23-05-2022 వివాహం జరగగా 09-02-2023న రిజిస్ట్రేషన్ అయింది.), బానోత్ అఖిల (కురవి, 22-02-2023 వివాహం- 09-07-2023), జర్పుల మీనాక్షి (కురవి, 31-12-2023 వివాహం-07-08-2024), బండారి మనీష (కురవి 18-02-2024 వివాహం-09-12-2024), బయ్య శైలజ (కురవి,18-08-2024 వివాహం-24-12-2024), కర్నాటి వినీష 17-11-2024న వివాహం జరిగింది -27-12-2024), గుండ్రాతిమడుగు బానోత్ భద్రమ్మ 17-06-2022న వివాహం జరిగింది -18-10-2022).మోద్గులగూడెం దారావత్ శైలజ 24-11-2023 వివాహం జరిగింది 02-01-2024), నేరడ బానోత్ అనూష 30-05-2021 వివాహం జరిగింది 06-01-2023), భూక్య సునీత 11-06-2023 వివాహం జరిగింది 29-07-2023), ధరంసోత్ కల్యాణి 09-11-2023 వివాహం జరిగింది 08-05-2024), జాటోత్ శైలజ 05-04-2024 వివాహం జరిగింది 11-11-2024), పబ్బతి సౌజన్య 20-10-2024 వివాహం జరిగింది 05-12-2024), బానోత్ అఖిల 04-04-2024 వివాహం జరిగింది 17-12-2024), తట్టుపల్లి మందుల శ్రీజ 05-04-2024 వివాహం జరిగింది 22-09-2024), గుగులోత్ అనూష ర23-05-2024 వివాహం జరిగింది 01-10-2024) ...వీరందరివి కళ్యాణ లక్ష్మి పథకం అనేది తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక పథకం, దీని ముఖ్య ఉద్దేశ్యం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలైన షెడ్యూల్డ్ కులాలు (SC), షెడ్యూల్డ్ తెగలు (ST), మైనారిటీలు మరియు ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన అమ్మాయిల వివాహానికి ఆర్థిక సహాయం అందించడం. ఈ పథకం ద్వారా, వధువుకు ఒక లక్షా నూట పదహారు రూపాయలు (1,00,116/-) ఆర్థిక సహాయం ఒకే విడతలో లభిస్తుంది. ఈ పథకం యొక్క ప్రధాన నిబంధనలు అర్హత ప్రమాణాలు క్రింద వివరించబడ్డాయి. **అర్హతలు:**వధువు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారై ఉండాలి.వధువు తప్పనిసరిగా షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగ, మైనారిటీ లేదా ఇతర వెనుకబడిన తరగతికి చెందిన వారై ఉండాలి.కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2,00,000/-లకు మించకూడదు.వధువుకు మొదటి వివాహం అయి ఉండాలి.వధువు కనీసం 18 సంవత్సరాలు నిండి ఉండాలి.ఆడపిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తూ ఉండాలి. **నిబంధనలు:** దరఖాస్తుదారులు వివాహానికి ముందు దరఖాస్తు చేసుకోవాలి.వివాహం జరిగిన తర్వాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చు, అయితే కొన్ని సందర్భాల్లో ఇది మినహాయింపు ఉండవచ్చు.ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, వయస్సు ధృవీకరణ పత్రం, వివాహ ధృవీకరణ పత్రం వంటి అవసరమైన పత్రాలను సమర్పించాలి.పథకం నిబంధనలను ఉల్లంఘించినట్లయితే, ఆర్థిక సహాయం నిలిపివేయబడుతుంది.అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.అధికారులు దరఖాస్తును పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన తర్వాత అర్హతను నిర్ధారిస్తారు.

# ఝాన్సీ రాజేందర్ రెడ్డివి చిరస్థాయిగా నిలిచే సేవలే...

**● చెర్లపాలెంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ముఖద్వారం ప్రారంభోత్సవం**

**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఝాన్సీ రాజేందర్రెడ్డిలు ఎక్కడ ఏ పని ప్రారంభించిన చిరస్థాయిగా నిలిచిపోయే పనులే చేస్తారని చెర్లపాలెం గ్రామం ప్రజలు పేర్కొంటున్నారు.మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి 2017లో తమ స్వంత డబ్బులతో రెండు ఎకరాల భూమిని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం కొనుగోలు చేసి ప్రభుత్వానికి అందజేశారు. చర్లపాలెం గ్రామంలోని పేద ప్రజలకు స్థిర నివాసం కల్పించాలని వారు నిబద్ధతతో తీసుకున్న ఈ నిర్ణయం ఆపై ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి పునాదిగా నిలిచింది.ఈ క్రమంలో ఆ ఇండ్లలోకి వెళ్లే ప్రధాన రహదారి ప్రవేశద్వారాన్ని (ముఖద్వారం) టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. ఈ ముఖద్వారాన్ని సోమవారం ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు, మరియు ఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతులు, మహబూబాబాద్ జిల్లా




కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి పాల్గొన్నారు. వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవాన్ని జరిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ పేదలకు ఇళ్ల కలను నెరవేర్చడంలో మా అత్త మామా ఝాన్సి రాజేందర్ రెడ్డి త్యాగం అపూర్వం అని అన్నారు. రాజకీయాల్లో లేని రోజుల్లోనే అనేక సేవ కార్యక్రమాలు చేశారు. ఒక నాయకుడు పదవికి పరిమితమవకుండా ప్రజల అవసరాలను గుర్తించి తమ సంపాదనను ప్రజలకోసం ఖర్చు చేయడం ఎంతో అరుదైన విషయం. ఈ ముఖద్వారం గ్రామానికి ఒక గుర్తింపుగా నిలుస్తుంది అని అన్నారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూమా ఊరు చర్లపాలెం లో పేదల కోసం కాస్త సహాయం చేయాలని చిన్నపుడు తీసుకున్న సంకల్పమే ఈ రోజు ఇలా రూపుదిద్దుకుంది అని అన్నారు.ప్రభుత్వం భూమి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురైన తరుణంలో మా వంతు కర్తవ్యంగా భావించి ఈ భూమిని కొని ఇచ్చాము అని చెప్పారు.జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి ప్రసంగిస్తూఝాన్సి రాజేందర్ రెడ్డి సేవలు రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాలో ఉన్నాయి, వారు చాలా గొప్పవారు, అనునిత్యం పెదలకోసం తపిస్తుంటారు అని పేర్కొన్నారు. సేవాభావం ప్రతి నాయకుడికి ప్రేరణగా నిలవాలి. ఇది కాంగ్రెస్ పార్టీ తత్వాన్ని ప్రతిబింబించే విషయం. పేదల పట్ల మాకు ఉన్న కర్తవ్యబద్ధతకు ఇది చక్కటి ఉదాహరణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, గ్రామ నాయకులు, గ్రామస్తులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం గ్రామ ప్రజల సందడితో ఉత్సాహంగా కొన సాగింది.. వారిది ప్రేమ గుణం అని చిరస్థాయిగా వారి పేరు తరతరాలుగా నిలిచిపోతుందని చెర్లపాలెం గ్రామస్తుల కాకుండా ఆ గ్రామానికి వచ్చిన ప్రతి ఒక్కరు కూడా పెద్దలందరూ వారికి దీవెనలు అందించారు.

## గుడిసెలో జీవనం గడుపుతున్న నిరుపేదలకు అండగా బిజెపి

**నిరుపేదలకు అందవా ఇందిరమ్మ ఇళ్ళు**
**పేరు గొప్ప ఊరు దిబ్బాలాగా ఉంది కాంగ్రెసు ప్రభుత్వం**



**యాదాద్రి ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎస్సీ కాలనీలో గుడిసెలో జీవనం గడుపుతున్న నిరుపేదలను బిజెపి పార్టీ సోమవారం రోజు కలవడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇల్లు మంజూరు చేయలేదు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గానీ ఈ ప్రభుత్వానికి గాని ప్రభుత్వ అధికారులకు గాని ఈ పూరి గుడిసెలు కనబడుట లేదా అని ఆలేరు పట్టణ బిజెపి శాఖ ప్రశ్నిస్తుంది.

## రెండు జతల బట్టలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇవ్వాలి



**యాదాద్రి ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల దుస్తులను అందించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## కరాటేలో ప్రతిభ కనబరిచిన చిన్నారులు

**- కరాటే మాస్టర్ వీరేందర్**




**నెక్కొండ ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి సౌత్ ఇండియా (నేషనల్ లెవల్ ) కరాటే ఛాంపియన్స్ 2025సందేశ్ కరాటే అకాడమీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిర్వహించగా నెక్కొండ మండల కేంద్రానికి సంబంధించి విద్యార్థులు శోటోఖాన్ స్టైల్ విభాగంలో అద్భుతంగా రాణించారు . మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించిన వారిలో చిన్నారులు కె. ఆశ్వి శ్రీ, జి.ఆదిత్య, విహాన్ ఆదిత్య, వి. దీక్షిత్‌రెండవ బహుమతి సిల్వర్ మెడల్ సాధించిన వారిలో జి. అనిరుద్ మరియు బ్రౌన్జ్ మెడల్ ఎం.దీక్షిత లకు వరించాయి.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ వీరేందర్ పిల్లలకు చదువుతోపాటు ఫిజికల్ యాక్టివిటీస్ మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో వైశ్య రాజకీయ రణభేరి

**- ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**

**యాదాద్రి ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):**వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధనకై వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగిన “వైశ్య రాజకీయ రణభేరి” మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.



# చెర్లపాలెం గ్రామంలో అబయజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన

**● ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు ● ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది.**







**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో శ్రీ అబయజనేయ స్వామి వారి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం రోజు శ్రద్ధాభక్తులతో వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యేయశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతులు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ చెర్లపాలెం గ్రామానికి ఈ ఆలయం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. గ్రామస్థుల ఏకాగ్రతతో, సమిష్టి కృషితో పునఃప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరుగుతున్నందుకు హర్షించటం జరుగుతోంది. దేవుడి ఆశీస్సులతో గ్రామానికి శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ ఆలయం మా స్వగ్రామం చెర్లపాలెం లో ఉండటం మాకు గర్వకారణం. భక్తుల భక్తిశ్రద్ధలతో ఆలయం పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరగడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామస్తుల ఐక్యతకు ఇది నిదర్శనం అని అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి అంజనేయ స్వామి భక్తులకు ఈ ఆలయం ప్రేరణ స్థలమవుతుంది. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి సాంప్రదాయ విలువలు, ధార్మిక చైతన్యాన్ని అందిస్తాయి అని పేర్కొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. అనంతరం ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం నిర్వహించబడింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పారుపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**యాదాద్రి ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పారుపల్లి గ్రామంలో సోమవారం రోజున కె హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన కె హెచ్ ఆర్ ఫౌండర్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి. వారు మాట్లాడుతూ మల్లారెడ్డి ఆసుపత్రి వారి అనుబంధంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని పేదలు దూరప్రాంతల్లోనీ ఆసుపత్రులకు వెళ్ళాలంటే వ్యయప్రయాసలతో కూడుకొన్నది అని అన్నారు. తమ దగ్గరకు వచ్చి ఉచితంగా వైద్యం అందించటానికి వచ్చిన వైద్య సిబ్బందికి సహాకారాన్ని అందించాలని ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, ఆత్మకూరు(ఎం), సింగారం ఎంపిటిసిలు యాస కవిత ఇంద్రారెడ్డి, పల్లెర్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,కోరటికల్ మాజీ సర్పంచ్ కోడిమాల యాదగిరి గౌడ్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య గౌడ్, బిజ్జాల సోమరాజు ,దుంపల కిషన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, ఉప్పలయ్య, మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు వారి బృందం, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# షటర్ల నిర్వహణ లేకపోవడంతో షటర్లకు రంద్రాలు పడి వృధాగా పోతున్న వరద నీరు

**● వీర్ల చెరువులోకి రావలసిన నీరు రాకుండా వృధాగా బిక్కేరులోకి... ● ప్రభుత్వం చిన్న నీటి వనరులను పట్టించుకోకపోవడంతో చిన్న నీటి పారుదల వ్యవస్థ నిర్వీర్యం**



**యాదాద్రి ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):** 45 సంవత్సరాల క్రితం నిర్మించిన రాయిపల్లి బిక్కేరు వాగు పైన కత్వ ద్వారా ఆత్మకూరు(ఎం)లో ఉన్న వీర్ల చెరువుకు సాగునీటి అవసరాలు తీర్చడం కొరకు చిన్న నీటి పారుదల శాఖ ద్వారా ఈ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. ఇంతకుముందు చిన్న నీటి పారుదల శాఖలో, వర్క్ ఇన్స్పెక్టర్లు,లష్కర్లు ఉండేవారు. షట్టర్ల నిర్వహణ, కాలువల నిర్వహణ, తూముల నిర్వహణ చేపట్టేవారు. ఇప్పుడు చిన్న నీటిపారుదల శాఖలో అలాంటి వారిని నియమించడం లేదు. షట్టర్ల నిర్వహణ లేకపోవడంతో, షటర్లకు రంద్రాలు పడి వృధాగా వరద నీరు బిక్కేరు వాగులోకి వెళ్ళిపోతున్నాయి, అలా వెళ్ళిపోవడంతో వీర్ల చెరువులోకి నీళ్లు రావడం తగ్గిపోతుంది. వీర్ల చెరువు నిండినట్లయితే రాయిపల్లి, ఆత్మకూరు(ఎం) గ్రామాల రైతులకు భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతుంది. ప్రభుత్వాలు చిన్న నీటి వనరులను పట్టించుకోక పోవడంతో, చిన్న నీటి పారుదల వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మోరిపిరాల గ్రామ చెరువులోకి వెళ్లే గ్రావిటీ డిజైన్ లోపంతో, సాంకేతికంగా కాలువ నిర్మాణం సరిగ్గా నిర్మాణం చేయక పోవడంతో మోరిపిరాల చెరువులోకి వెళ్లవలసిన నీళ్లు వెళ్లలేక పోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు, రాయిపల్లి కత్వను పునర్నిర్మాణం చేసినట్లయితే, ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంతోపాటుగా, రాయిపల్లి, మొరిపిరాల గ్రామాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ప్రభుత్వాన్ని, అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# పిసిడబ్ల్యూ న్యూస్ కథనానికి స్పందించిన ఎమ్మెల్యే







**● ట్యాంకుబండుకు వెళ్లే రహదారిలో డివైడర్ను తొలగించి ప్రమాదాలను అరికట్టండి అని పిసిడబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర స్వామి ఈ కథనాన్ని ప్రచురింప చేశారు.**

**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువు ను ర్యాంకు బండుగా తీర్చిదిద్దామని ఎన్నికల ముందే ప్రకటించారు. అనుకున్నది తడువు గా తొర్రూరు పట్టణ వాసులకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడానికి వెంటనే ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేశారు. సద్దుల బతుకమ్మ సంబరాలు కూడా చెరువు ప్రాంతంలోనే నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. వరంగల్ నుండి ఖమ్మం వెళ్లే జాతీయ రహదారి లో తోరూర్ పట్టణ మార్గం ద్వారానే వెళ్లాల్సి ఉంది. తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ పక్కనే ట్యాంకు బండ్ వెళ్లే రహదారి ఉండటంతో ట్యాంక్బండ్ కి వెళ్లే రహదారిని ముందు డివైడర్ గతంలోనే ఏర్పాటు చేశారు. ఈ రహదారి వ్యాపార సముదాయాలు, బస్టాండ్ ప్రాంతం,ట్యాంక్ బండ్ రోడ్డు రహదారి అడ్డుగా డివైడర్ ఉండటంతో అనేక ప్రమాదాలు వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఒక సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి పీసీ డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర్ స్వామి తీసుకువెళ్లడం జరిగింది. అనుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమయాన్నిబట్టి ఆలోచన చేస్తానని అన్నారు ఆ రోజు. గత శుక్రవారం డివైడర్ ప్రాంతంలో ఒక వ్యక్తి ప్రమాదానికి గురి అయిన దృశ్యం అందరినీ కలిసి వేసింది. ఆ ప్రాంతంలో ఉన్న వ్యాపార సంస్థ యజమానులు ప్రమాదాలను అరికట్టేందుకు నివారణ చర్యలు తీసుకోవాలని ఆ డివైడర్ను తొలగిస్తే మార్గం సుగమం అవుతుందని నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. తొర్రూరు మండలంలోని చర్లపాలెం గ్రామానికి ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతున్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో తిరుగు ప్రయాణంలో వారు బస్టాండ్ ప్రాంతంలో ఆగి రహదారులను పరిశీలించారు. ప్రమాదాలకు గురవుతున్న ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఎంతవరకు డివైడర్ను తొలగిస్తే బాగుంటుంది అని అలాగే ఈ ప్రాంతంలో ఒక సర్కిల్ ని ఏర్పాటు చేసే దిశగా చూడాలని స్థానిక నాయకులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఎమ్మెల్యేకు అందజేయాలని కోరారు. ఈ డివైడర్ను తొలగిస్తే ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వారు అవుతారని స్థానిక వ్యాపార సంస్థలే కాకుండా వాహనదారులు కూడా ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అసమర్థ పాలనతోనే రాష్ట్రంలో అభివృద్ధి కుంటునపడింది..

**● నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**రామన్నపేట ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇచ్చిన హామీలు తుంగలోతొక్కారు, డైవర్షన్ పాలిటిక్స్ పై శ్రద్ధ పెట్టారు. సాగు, తాగు నీరులేక నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఐరన్ లెగ్ రేవంత్ రెడ్డి సిఎం అయిన తరువాత నాటి నుండి వర్షాలు తగ్గిపోయాయి. నీటిని సద్వినియోగం చేసుకోవడం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అవ్వడంతోనే భూరగ్భ జలాలు అడుగంటిపోయాయి. రెండు సంవత్సరాల నుండి నల్లగొండ జిల్లా ప్రజలు నీటి విషయంలో అరిగోస పడుతున్నారు. గతేడాది శ్రీశైలం గేట్లు ఎత్తి మూడు నెలలయినా నాగార్జున సాగర్ ద్వారా జిల్లాకి నీరు ఎందుకు ఇవ్వలేదో ప్రభుత్వం చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి నీటి విషయంలో నల్లగొండ జిల్లాకి తీవ్ర నష్టం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా మనకు వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవడంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఫెయిల్ అయ్యారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అలసత్వంతోనే నల్లగొండ జిల్లా చెరువులు నింపలేకపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం సోయి తెచ్చుకొని నల్లగొండ జిల్లాకి నీళ్లు ఇచ్చే ప్రయత్నాలు చెయ్యండి...పక్క రాష్ట్ర ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి దాసోహం అయ్యి నీటిని ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్నారు...కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాలో అత్యధిక పంటలు పండాయి...కేసీఆర్ ఉన్నపుడు నాణ్యమైన 24 గంటలు కరెంటు, ప్రాజెక్టులతో జిల్లా శస్యశ్యామలం అయ్యింది...దేశం గర్వించదగ్గ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి యావత్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ దే...రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి అభివృద్ధి మాత్రం శూన్యం..జిల్లాకి సీఎం అనేకసార్లు వచ్చిన ఒక్క పైసా కూడా ఇచ్చిన దాఖలాలు లేవు...స్థానిక సంస్థల ఎన్నిక కోసమే సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ అంటూ హంగామా...కేసీఆర్ హయాంలో నకిరేకల్ నియోజకవర్గంలోనీ చెరువులన్నీ వర్షాకాలం మాదిరే నీటితో కళకళలాడేవి...నకిరేకల్ నియోజకవర్గంలో మట్టి అమ్ముకునేందుకు చెరువులు ఎండబెడుతున్నారని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు...చెరుకుపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో విచ్చలవిడిగా చెరువుల్లో మట్టిని అమ్ముతున్నారు...స్థానిక ప్రజా ప్రతినిధి సోషల్ మీడియా ఆర్భాటం తప్ప పనిపై ధ్యాస లేదు... ఇప్పటికైనా రాజకీయాలుమాని ప్రజల అవసరాలు తీర్చడంపై దృష్టి పెట్టండి...

# గట్టు జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో సరైన వసతి సౌకర్యాలు కల్పించాలని పోస్ట్ కార్డ్లతో నిరసన







**జోగులాంబ ఆగస్టు 4(పిసిడబ్ల్యూ న్యూస్):** గద్వాల జిల్లా గట్టు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులు ముఖ్యమంత్రికి సోమవారం లెటర్ ల ద్వారా సమస్యలు తెలియజేయడం జరిగింది. పి డి ఎస్ యు ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగిన ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హలీం పాష మాట్లాడుతూ.. గట్టు మండలం జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు నాన్న ఇబ్బందులకు గురవుతు న్నారని, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంతోని విద్యార్థులు ఎండలో కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయింది, విద్యార్థులకు కనీసం తాగునీటి సదుపాయం మూత్ర శాలలు లేకపోవడం ఆరుబయట విద్యార్థులు మూత్రశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది, విద్యార్థులు సమస్యలు దాదాపు రెండు మూడు సంవత్సరాలగా సమస్యలతో విద్యార్థులకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని విద్యాశాఖ అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి సమస్యలు లెటర్ల ద్వారా విద్యార్థులు తెలియడం జరిగింది, ఇప్పటికైనా గట్టు మండల హైస్కూల్ సమస్యలు ముఖ్యమంత్రి ద్వారా అయిన సమస్యలు పరిష్కారం అయితే మాకు చాలని విద్యార్థులు అంటున్నారని తెలిపారు. మండల కేంద్రంలో హైస్కూల్ ఉన్న పి టి సార్ లేనందు వల్ల విద్యార్థులకు ఆటలకు మానసిక ఉల్లాసానికి దూరమవుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి పీటీ సార్ ను వెంటనే నియమించాలని కోరారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఉడుకి ఉడకని అన్నం డైలీ ప్రతిరోజు సాంబర్తో అన్నం పెట్టుకున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. పీడిఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాష, వెంకటేష్, రఫీ, షకీల్, తదితరులు పాల్గొన్నారు

# భగవంత్ కేసరి సీక్వెల్‌కు ప్రయత్నిస్తా




గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషనల్ హిట్ అందుకుందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు అనిల్ రావిపూడి పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించగా, ఈ సినిమాకు ప్రేక్షకులను నుంచి మంచి స్పందన దక్కింది. ఇక ఈ సినిమా తాజాగా 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బెస్ట్ తెలుగు చిత్రం గా అవార్డును అందుకుంది. అయితే, ఈ సినిమాకు ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇక తమ సినిమాలో మంచి మెసేజ్ ఉండటంతో నేషనల్ అవార్డు గెలుచుకుందని నందమూరి బాలకృష్ణ సంతోషం వ్యక్తం చేశాడు. అయితే, ఈ చిత్ర సీక్వెల్‌పై దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా ఓపెన్ అయ్యాడు. ఈ సినిమాకు సీక్వెల్ చేయాలని తనకు కూడా ఉందని.. సరైన టైమ్ వచ్చినప్పుడు తప్పకుండా సీక్వెల్ ప్లాన్ చేసేందుకు ప్రయత్నిస్తానంటూ ఆయన కామెంట్ చేశాడు. దీంతో భగవంత్ కేసరి చిత్ర సీక్వెల్ ఒకవేళ ఉంటే, అది ఎలాంటి కంటెంట్‌తో వస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.




# జటాధర ఫస్ట్ లుక్

## : విభిన్న రూపాల్లో సుధీర్ బాబు, సోనాక్షి

టాలీవుడ్‌లో లేటెస్ట్ గా మైథాలజీ సినిమాలకు మంచి రెస్పాన్స్ అందుతున్న విషయం తెలిసిందే. ఇక ఆ రూట్లో హాట్ టాపిక్‌గా మారిన చిత్రం 'జటాధర'. సుధీర్ బాబు, బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ఓ వర్గం ఆడియెన్స్ ను మొదటి నుంచి ఎంతగానో ఎట్రాక్ట్ చేస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్‌తో పాటు పలువురు పేరున్న నిర్మాతలు కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముఖ్యంగా, మైథాలజీ ఆధారంగా ఒక కొత్త కథను అందించనున్న ఈ ప్రాజెక్ట్ టీజర్‌కు ముందు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ తో మరింత హైప్ క్రియేట్ చేసుకుంది. ఈ సినిమాకు సంబంధించి మొదటిసారి సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. దర్శకులు వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్‌లు కలిసి రూపొందిస్తున్న ఈ చిత్రం వీఎఫ్ఎక్స్, స్టోరీటెల్లింగ్‌తో పాటు, మైథలజీ ఫాంటసీ కనెక్షన్ తో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో తీర్చిదిద్దనున్నట్టు సమాచారం. నిర్మాతల వివరణ ప్రకారం, ఇది మల్టీ లెవెల్ మైథాలజీ యూనివర్స్‌కు ఓ మెయిన్ ట్రెండ్ అని చెబుతున్నారు. లేటెస్ట్ గా రిలీజ్ చేసిన పోస్టర్‌తో ఈ అంచనాలు మరింత పెరిగాయి. రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సుధీర్ బాబు లార్డ్ శివుడి భక్తుడిగా త్రిషులం పట్టుకుని ఆకట్టుకున్నాడు. ఫిట్నెస్ విధానం, ఆ పవర్ బాడీ లాంగ్వేజ్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశాడు. వెనుక శివుడి రూపాన్ని పవర్ఫుల్ గా, ఆగ్రహంగా ప్రెజెంట్ చేయగా, అలాగే ఫ్లిప్ వర్షన్‌లో సోనాక్షి సిన్హా ధనపిశాచినిగా అగ్ని సంహారం చేసే విధంగా చూపించడం కాంబినేషన్‌ను మరింత హైలైట్ చేసింది. ఆమె చుట్టూ కాలిన చెట్లు, పాథాళ లోకాన్ని సూచించే క్రియేటివ్ మూడ్‌తో పోస్టర్ డిజైన్ ఆకట్టుకునేలా ఉంది.



# హీరోలకు పోటీగా తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. దశాబ్దంకు పైగా స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో వెలుగు వెలిగిన తమన్నా ఇప్పుడు కాస్త ప్రాధాన్యత తక్కువ ఉన్న పాత్రలు చేస్తూ, సీనియర్ హీరోల సినిమాల్లో పెద్దగా ప్రాముఖ్యత లేని సినిమాలు చేయడం మనం చూస్తున్నాం. తమన్నా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు, కానీ ఆమె వయసు పెరగడం వల్ల ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. అందం విషయంలో మునుపటితో పోల్చితే ఏమాత్రం తగ్గని కారణంగా సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలకు మంచి స్పందన ఉంటుంది. పైగా తమన్నా ఎప్పుడూ ఏదో ఒక కారణం చేత వార్తల్లో ఉండటం వల్ల ఆమె గురించి అభిమానులు ఎప్పుడూ మాట్లాడుకుంటూనే ఉన్నారు. తమన్నా కొత్త వ్యాపారంకు ఏర్పాట్లు సినిమాల్లో ఆఫర్లు తగ్గడంతో తమన్నా వ్యాపారంలో అడుగు పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో చాలా మంది హీరోలు ఒక వైపు నటిస్తూనే మరోవైపు వ్యాపారంలో అడుగు పెడుతున్నారు. రెండు పడవల ప్రయాణం అన్నట్టుగా కాకుండా వ్యాపారాల్లో కేవలం పెట్టుబడి వరకు పరిమితం అవుతున్నారు. సన్నిహితులతో ఆ వ్యాపారాలు రన్ చేయిస్తున్నారు. టాలీవుడ్‌లో ఉన్న దాదాపు అందరు హీరోలకు ఏదో రకమైన వ్యాపారం లేదా వ్యాపారాలు ఉన్న విషయం తెల్సిందే. కొందరు రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడం మనం చూస్తూ ఉన్నాం. హీరోలకు ఏమాత్రం తగ్గకుండా తమన్నా సైతం వ్యాపారం చేసేందుకు రెడీ అయిందని వార్తలు వస్తున్నాయి. %ూశ్రీంశీ =ఝుం% - మృణాల్, ఆ హీరోతో డేటింగా? నిజమెంత? జ్యూవెలరీ వ్యాపారంలో తమన్నా ఫ్యామిలీ ఇప్పటికే తమన్నా ఫ్యామిలీ జ్యూవెలరీ కి సంబంధించిన వ్యాపారం లో ఉంది. తమన్నా బ్రాండ్ ఇమేజ్ కారణంగా ఆ వ్యాపారం బాగానే ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పుడు తమన్నా సరికొత్త వ్యాపారంలో అడుగుపెట్టబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఆ వ్యాపారం ఏంటి అనే విషయంలో క్లారిటీ లేదు. కానీ అందుకు సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ వర్క్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమన్నా ఏ వ్యాపారం లో అడుగు పెట్టినా ఖచ్చితంగా విజయాన్ని సొంతం చేసుకుంటుంది. కనుక ఆమె ముందు ముందు ఏ వ్యాపారాలు చేయబోతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తోటి హీరోయిన్స్ కొందరు నిర్మాణం వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో తమన్నా భవిష్యత్తులో ఆ పని కూడా చేసే అవకాశాలు ఉన్నాయి.

# నా నమ్మకం నిజమైంది



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం లో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజ న్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. ఈ నేపథ్యంలో సత్యదేవ్, మీడియాతో మాట్లాడుతూ.. 'దర్శకుడు గౌతమ్ నాకు కింగ్‌డమ్ కథ చెప్పగానే ఎలాంటి లెక్కలు వేసుకోకుం డా వెంటనే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాను.అంత నచ్చింది నాకు ఈ కథ. నా నమ్మకం నిజమై, ఇప్పుడు సినిమాకి ఇంతటి ఆదరణ లభిస్తుండటం సంతోషంగా ఉంది. ఎప్పుడైనా యాక్షన్ సీన్ ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలంటే దాని వెనుక బలమైన ఎమోషన్ ఉండాలని నేను నమ్ముతాము. ఇందులో అలాంటి ఎమోషన్ ఉంది కాబట్టే.. నా యాక్షన్ సీన్స్‌కి అంత మంచి స్పందన వస్తోంది. ఈ సినిమాలో విజయ్‌కి, నాకు ఎంతో పేరు వచ్చిందో వెంకటేష్‌కి కూడా అంత పేరు వచ్చింది. అద్భుతంగా నటించాడు. షూటింగ్ సమయంలోనే బాగా నటిస్తున్నాడని మేమందరం అనుకున్నాం. ఇప్పుడు ప్రేక్షకులు కూడా అదే మాట చెప్తున్నారు. ఒక కొత్త నటుడికి ఇంత పేరు రావడం మామూలు విషయం కాదు. ఇక విజయ్ గొప్ప నటుడు. సన్నివేశాన్ని కానీ, సంభాషణలను కానీ అతను అర్థం చేసుకొని నటించే తీరు నన్ను ఆశ్చర్యపరిచింది.నాగవంశీ గట్స్ ఉన్న ప్రొడ్యూసర్. ఒక కథను నమ్మి సినిమా చేద్దాం అనుకున్నారంటే.. ఎక్కడా వెనకడుగు వేయరు, ఏ విషయంలోనూ రాజీపడరు. పరిశ్రమలో వంశీ తనకంటూ ప్రత్యేక పంథాను సృష్టించుకున్నారు కాబట్టే.. సితార ఎంటర్టైన్మెంట్స్ ఇంత పెద్ద నిర్మాణ సంస్థగా ఎదిగింది. సినిమాలో శివ పాత్రను గౌతమ్ అద్భుతంగా మలిచారు. ఆ పాత్రలో ఎన్నో లేయర్లు ఉన్నాయి. ప్రేక్షకులు ఆ పాత్రలో ఉన్న ఎమోషన్‌కి కనెక్ట్ అయ్యి ప్రయాణిస్తున్నారు. గౌతమ్ అంత అందమైన రచన వల్లే.. నా పాత్రకు ఇంత పేరు వచ్చింది. ఇక ప్రస్తుతం నేను అరేబియన్ కడలి అనే సిరీస్ చేశాను. అమెజాన్ ప్రైమ్‌లో ఆగస్టు 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 'ఫుల్ బాటిల్' అనే సినిమా కూడా విడుదలకు సిద్ధమవుతోంది. వెంకటేష్ మహా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాను. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్‌తోనూ ఓ చిత్రం చేస్తున్నాను. వీటితో పాటు మరో రెండు సినిమాలు ఉన్నాయి' అని తెలిపారు.

# ప్రయోగాలు చేసి విజయాలు సాధించా..

## దెబ్బలు కూడా తిన్నా: నాగార్జున



"రజనీ సార్ చెప్పినట్లు ఎప్పుడూ మంచివాళ్లుగానే సినిమాలో నటిస్తే బాగుండదు కదా. 'కూలీ' సినిమాలో సైమన్ పాత్ర నిజంగా హీరోలాంటిది" అని ప్రముఖ సినీ నటుడు నాగార్జున అన్నారు. రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజన్ దర్శకత్వంలో 'కూలీ' చిత్రం రూపొందుతోంది.ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీ-రిలీజ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సినిమా సెట్స్ మీదకు వెళ్లాక బోర్ కొట్టకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు ప్రయోగాత్మక పాత్రలు చేయాలని అన్నారు.'నిన్నే పెళ్లాడతా' సినిమా తర్వాత 'అన్నమయ్య' చేస్తుంటే ఇలాంటి కథతో ఇప్పుడు అవసరమా అని కొంతమంది సూచన చేశారని తెలిపారు. తన కెరీర్‌లో ఎన్నో ప్రయోగాలు చేశానని, అలా చేయడం ద్వారా చాలా దెబ్బలు తిన్నానని, అలాగే విజయాలు కూడా సాధించానని అన్నారు.ఒకరోజు లోకేశ్ కనగరాజన్ తనను కలిసి 'మీరు విలన్‌గా చేస్తానంటే మీకు ఒక కథ చెబుతాను. లేదంటే టీ తాగేసి వెళ్లిపోతాను' అని అన్నారని గుర్తు చేసుకున్నారు. 'ఖైదీ' సినిమా చూశాక ఈ దర్శకుడితో పని చేయాలనుకున్నానని, ఆ బలమైన కోరిక దగ్గర చేసిందని వ్యాఖ్యానించారు.'కూలీ' కథ చెప్పిన తర్వాత తనకు చాలా ఆసక్తిగా అనిపించిందని, ఇందులో సైమన్ పాత్ర హీరోలాంటిదని పేర్కొన్నారు.

# హృతిక్, ఎన్టిఆర్‌ల హ్యాష్‌ట్యాగ్ వార్




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ ఎన్టిఆర్ కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'వార్-2'. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో కియారా అడ్వాణీ హీరోయిన్‌గా నటిస్తుండగా.. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఆగస్టు 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందుకోసం చిత్ర యూనిట్ ప్రమోషన్లు ప్రారంభించారు. అయితే సినిమా హీరోలో హృతిక్, తారక్‌లు తమదైన స్టైల్‌లో సోషల్‌మీడియాలో ప్రమోషన్స్ చేశారు. అది కూడా సోషల్‌మీడియాలోని హ్యాష్‌ట్యాగ్‌ల కోసం.మొదట ఈ సినిమా గురించి హృతిక్ రోషన్ పోస్ట్ పెట్టారు. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రతీ పోస్ట్‌కు 'HrithikVSNTR అనే దాన్ని జోడించండి. ఈ ట్యాగ్‌తో నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని పోస్ట్ చేశారు. దీనిపై ఎన్టిఆర్ స్పందిస్తూ.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..! NTRvsHrithik అనేది ఉపయోగించుకోవాలని మనం ముందే మాట్లాడుకున్నాం కాదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభం అయ్యేది ఈ విధంగానే కాబట్టి ఇదే వాడాలి' అని తెలిపారు.దీనిపై మళ్లీ హృతిక్ స్పందించారు. 'మీరు చెప్పేది బాగానే ఉంది తారక్. కానీ, హ్యాష్‌మాత్రం నాదే ఉపయోగించాలి. ఈ విషయాన్ని పెద్దది చేయొద్దు' అని పోస్ట్ చేయగా.. 'నేను చెప్పేది బాగుందని మీరే అంటున్నారు కాబట్టి. నేనే గెలిచినట్లు. హృతిక్ సర్' అంటూ రాసుకొచ్చారు. మొత్తానికి వీరిద్దరు తమ సినిమా టైటిల్‌కి తగ్గట్టే సోషల్‌మీడియాలో వార్ చేసుకుంటున్నారని అభిమానులు అంటున్నారు.